క్లుప్తంగా

నేడు ఆరోగ్య సురక్ష ఫేజ్-2

వలేటివారిపాలెం: మండలంలోని శామీర పాలెం గ్రామ సచివాలయంలో మంగళవారం ఆరోగ్య సురక్ష ఫేజ్–2 కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రఫీక్‌అహ్మద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు చెప్పారు. శామీర పాలెం గ్రామ పంచాయతీలోని ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలు పొందాలని కోరారు.

సచివాలయాల వద్దే పింఛన్ల పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సుబ్బారావు

పీసీపల్లి: ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఏప్రిల్ నెల పింఛన్ల నగదును లబ్ధిదారులకు ఆయా సచివాలయల వద్ద అందజేయనున్నట్లు ఎంపీడీఓ సుబ్బారావు తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ పంపిణీ కేంద్రాల వద్ద వృద్ధులకు మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలని సూచించారు. క్లస్టర్ల వారీగా వరుసగా పింఛన్లు పంపిణీ చేయాలన్నారు. ఏరోజు ఏ క్లస్టర్‌కు పింఛన్ పంపిణీ ఉంటుందో ముందుగా ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో విస్తరణాధికారి మల్లేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 3 నుంచి సామాజిక పింఛన్ల పంపిణీ



ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం

టంగుటూరు: మండలంలోని 18 గ్రామ సచివాలయాల పరిధిలోని పింఛన్‌దారులకు ఏప్రిల్ 3 నుంచి సామాజిక పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం సోమవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వలంటీర్ల బదులు పింఛన్లను గ్రామ సచివాలయ సిబ్బంది పంపిణీ చేస్తారని చెప్పారు. లబ్ధిదారులు పెన్షన్ పుస్తకం కాకుండా ఆధార్ కార్డు తీసుకొచ్చి నగదు తీసుకోవాలని సూచించారు.

సింగరాయకొండ మండలంలో

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండలంలో ఈనెల 3వ తేదీ నుంచి గ్రామ సచివాలయ సిబ్బందితో పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ నగేష్‌కుమారి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వలంటీర్ల నుంచి ఎల్రక్టానిక్ వస్తువులను మంగళవారం మధ్యాహ్నానికి స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం పింఛన్ల పంపిణీ ఎక్కడనేది తెలియజేస్తామని చెప్పారు.

వలంటీర్లు రాజీనామా





రాజీనామా చేసిన వలంటీర్లు

పీసీ పల్లి: ప్రతిపక్షాలు వలంటీర్లపై చేస్తున్న కక్ష సాధింపు చర్యలకు నిరసనగా మండలానికి చెందిన ఇద్దరు వలంటీర్లు సోమవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. మండల పరిధిలోని వెంగళాయపల్లి, లక్ష్మక్కపల్లికి చెందిన వలంటీర్లు అత్యాల ఇస్సాకు, మూలే మాల్యాద్రిలు ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులపై ప్రతిపక్షాలు రాజకీయం చేయడం బాధ కలిగించిందని, తమ గ్రామాల్లో వృద్ధులు, డయాలసిస్ పేషెంట్లు కదలలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పింఛన్ నగదు పంపిణీలో మళ్లీ పాతరోజులు దాపరించాయని భయాందోళన చెందారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



ప్రజలకు సూచనలిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు

పీసీ పల్లి: రాబోయే సాధారణ ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం మండల పరిధిలోని తలకొండపాడు, ముద్దపాడు గ్రామాల్లో సీఐలు, సీఆర్‌పీఎఫ్ పోలీసులతో కలిసి మార్చ్ ఫ్లాగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరుకు తన ఓటును నచ్చిన నాయకునికి వేసే హక్కు ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్సై రమేష్‌బాబు, సీఆర్‌పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

వలంటీర్లను చూస్తే చంద్రబాబుకు వణుకు

- ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించిన ఘనత వలంటీర్లది
- మీడియా సమావేశంలో బుర్రా మధుసూదన్ యాదవ్



మాట్లాడుతున్న బుర్రా మధుసూదన్ యాదవ్

కందుకూరు రూరల్: రాష్ట్రంలోని వలంటీర్లను చూస్తే చంద్రబాబుకు వణుకు పుడుతోందని కందుకూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను సైనికుల్లా ప్రజల చెంతకు చేర్చిన వలంటీర్లను చూసి చంద్రబాబుకు నిద్రపట్టడం లేదన్నారు. వలంటీర్లపై కక్ష పరాకాష్టకు చేరిందని విమర్శించారు. చంద్రబాబు రాక్షస పాలన ప్రజలందరికీ తెలుసు అందుకే 2019లో తెలుగుదేశం పార్టీని ప్రజలు సముద్రంలో కలిపారన్నారు. గత నాలుగున్నరేళ్లలో అవ్వాతాతలు, దివ్యాంగులు తిరగకుండా ఇంటిలోనే ఒకటో తేదీ ఉదయాన్నే పింఛన్ తీసుకుంటూ వారు ఆనందంగా ఉన్నారన్నారు. ఎన్నికల వచ్చే సరికి వలంటీర్ల చూసి ఏడ్చేవారు... భయపడేవారికి కరోనా సమయంలో వలంటీర్లు ప్రజలకు అందించిన సేవలు కనిపించలేదా...! ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సేవలందించిన ఘనత వలంటీర్లది అన్నారు. కరోనా సోకిన వారి వద్దకు కుటుంబ సభ్యులే వెళ్లని పరిస్థితిలో వారికి అన్నీ తామై వలంటీర్లు చూసుకున్నారన్నారు. బయటకు వెళ్లలేని వృద్ధులకు, దివ్యాంగులకు వారే నిత్యావసర సరులు, కూరగాయలు ఇళ్లకు తెచ్చి ఇచ్చారని చెప్పారు. అలాంటి వలంటీర్లను కించపరిచేలా మాట్లాడడం తెలుగుదేశం పార్టీకి తగదన్నారు. పింఛన్ బయటకి వెళ్లి తీసుకోవాలంటే వృద్ధులు ఎంత ఇబ్బంది పడతారో వారి ఉసురు చంద్రబాబుకు తగులుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న ప్రభుత్వంలో అవ్వాతాతలు సంతోషంగా ఉండడం ఇష్టం లేక, అది చూసి భరించలేక ఇబ్బంది పెట్టడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మళ్లీ చంద్రబాబు వస్తే వలంటీర్ల వ్యవస్థను తప్పకుండా రద్దు చేస్తారన్నారు. చంద్రబాబు సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ అనే ఒక జేబు సంస్థను పెట్టించి దాని ద్వారా ఇలా వేయించి తనకు తెలియనట్లు నాటకమాడుతున్నారన్నారు. అందుకనే ఎన్నికల్లో బాబుకు బై చెప్పి సైకిల్‌ను నామ రూపాలు లేకుండా చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, జేసీఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.పోతురాజు, మాజీ జెడ్పీటీసీ వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లో లబ్ధిదారులు

- కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి దద్దాల సతీమణి మంజుభార్గవి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న దద్దాల మంజుభార్గవి, ఏఎంసీ చైర్మన్ సాల్మన్‌రాజు, చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఉన్నారని ఆ పార్టీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ సతీమణి దద్దాల మంజుభార్గవి అన్నారు. పట్టణంలోని 12వ వార్డులో ఎస్సీకాలనీ, మంగలి మాన్యంలో ఏఎంసీ చైర్మన్ చింతంగుంట్ల సాల్మన్‌రాజు, చింతంగుంట్ల కిషోర్, కౌన్సిలర్ శ్రీరాం సతీష్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల మంజు భార్గవి మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి కుటుంబానికి రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి జరిగిందని వివరించారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. పేద వర్గాల అభివృద్ధి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే సాధ్యమన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి, వేయించి దద్దాల నారాయణయాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేయాలన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన అందుతుందని వివరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్.మాణిక్యరావు, కొమ్ముల సంపత్ కుమార్, గుత్తి రమేష్, మన్నం అరుణ్, గోనుగుంట్ల సామ్యేలు, బుల్లా అశోక్, గంటా అబ్రహం, పలుకూరి భాస్కర్, మన్నం ఏసయ్య, చింతంగుంట్ల జాన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, చింతం శ్రీను, ఎస్‌కే జిలాని, చెరుకూరి కాశయ్య, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, పండ్ల ఖాదర్, ఎస్‌కే ఖాజా, మీరావలి, కౌన్సిలర్లు దేవరాజ్, దాసరి మురళి, సయ్యద్ రిజ్వానా ఖాలక్, రహిమాన్, మన్సూర్, పఠాన్ బుడే, పట్టణ యూత్ అధ్యక్షుడు రసూల్, గృహసారథులు షకీలా, వెంకట్రావ్, దుర్గమ్మ, భాగ్యమ్మ, భారతి, జిలాని తదితరులు పాల్గొన్నారు. తొలుత ఏఎంసీ చైర్మన్ సాల్మన్‌రాజు, చింతగుంట్ల కిషోర్‌లు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.

జగనన్నతోనే పేద ప్రజల సంక్షేమం

- మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి



హాజీపురం ఎస్సీకాలనీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

హనుమంతునిపాడు: సీఎం జగనన్నతోనే పేద ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని హాజీపురం ఎస్సీకాలనీలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో మళ్లీ రాజన్న రాజ్యం రావాలన్నా, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలన్నా రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి సీఎం కావాలన్నారు. అందుకు మనమంతా రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్ సీపీ కనిగిరి అసెంబ్లీ అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్‌ను ఎమ్మెల్యేగా, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఎంపీగా గెలిపించాలన్నారు. జగనన్న గత ఐదేళ్లలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం నవరత్నాల సంక్షేమ పథకాల ఫలాలు అందించిందన్నారు. చంద్రబాబు పాలనలో అవినీతి అక్రమాలు తప్ప ప్రజలకు ఎటువంటి మేలు జరగలేదని ఆరోపించారు. ఇంటింటికి తిరిగి కార్యకర్తలతో, ఓటర్లతో మాట్లాడి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి, గృహసారథులు కన్వీనర్ మద్ది తిరుపతయ్య, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, కాశిరెడ్డి, సర్పంచ్‌ల సంఘ మాజీ అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ గాయం సుధాకర్‌రెడ్డి, గ్రామ కన్వీనర్ చిట్యాల నాగార్జునరెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న జెడ్పీటీసీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు

పామూరు: మండలంలోని నుచ్చుపొద సమీపంలో పెట్రోల్ బంక్ వద్ద 167బీ జాతీయ రహదారిపై గత శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లక్ష్మీనరసాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు షేక్ చాంద్‌బాషా (45) అక్కడికక్కడే మృతి చెందాడు. సోమవారం రాత్రి జెడ్పీటీసీ సభ్యుడు చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి రూ.20 వేల ఆర్థిక సాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేసి వారిని పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ మన్నేపల్లి విజయ్‌శేఖర్, జొన్నలగడ్డ గోవిందయ్య, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ మృతి



బ్రహ్మానందరెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న పీడీసీసీబీ చైర్మన్ ప్రసాద్‌రెడ్డి

పామూరు: మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన దూబగుంట్ల ఎంపీటీసీ సభ్యుడు కోరె బ్రహ్మానందరెడ్డి (74) అనారోగ్యంతో బెంగళూరులో సోమవారం మృతిచెందారు. సోమవారం బ్రహ్మానందరెడ్డి భౌతికకాయాన్ని వెంకటాపురంలోని ఆయన స్వగృహానికి తీసుకురాగా, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాదరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పలువురు స్థానిక నేతలు వెళ్లి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని వేళలా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుడు బ్రహ్మానందరెడ్డి ఎంపీటీసీగా, వైఎస్సార్ సీపీ రైతువిభాగం మండల అధ్యక్షునిగా పనిచేయడంతో పాటు ఉత్తమ పొగాకు రైతుగా అవార్డు అందుకున్నారు. ఆయన మృతి పట్ల పలువురు విచారం వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం

సీఎస్ పురం (పామూరు): ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నాయకులు, కార్యకర్తలు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ అన్నారు. సీ.ఎస్.పురం ఏనిమిట్ట వీధిలో ఏర్పాటు చేసిన సీపీఐ కార్యాలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ మౌలాలి, సయ్యద్ యాసిన్, ఏఐటీయూసీ కార్యదర్శి పి.మస్తాన్‌రావు, మండల కార్యదర్శి ఎస్‌కేవై పెదమస్తాన్, సహాయ కార్యదర్శి జి.నరసింహులు, పలు మండలాల మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ.2.33 లక్షలు



చైర్మన్, ఈవోలకు విరాళం అందజేస్తున్న దాతలు

సీఎస్ పురం (పామూరు): మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం రూ.2,33,328 ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ సోమవారం తెలిపారు. స్వామివారి దర్శనం టికెట్ల అమ్మకం ద్వారా రూ.64,760, లడ్డూ ప్రసాదాల అమ్మకం ద్వారా రూ.23,740, ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదానం పథకం నిర్వహణకు విరాళాలుగా రూ.81,828 వేలు, మహాప్రాకార నిర్మాణానికి రూ.60 వేలు, ఇతర విరాళాలు రూ.3 వేలు వచ్చినట్లు ఈవో, చైర్మన్ తెలిపారు. కాగా, మహాప్రాకార నిర్మాణానికి శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం తిమ్మారెడ్డిపల్లె గ్రామానికి చెందిన గుమ్మళ్ల నారాయణ, రాజ్యలక్ష్మి రూ.60 వేలు విరాళంగా అందజేశారన్నారు. కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 68 కుటుంబాలు

గుడ్లూరు: కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన సంక్షేమ రథసారథి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి తిరిగి ముఖ్యమంత్రిగా పట్టం కట్టాలని నియోజకవర్గ వైఎస్సార్ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని కొత్తపేట, స్వర్ణాజీపురం, పాజర్ల, చెమిడిదిపాడు గ్రామాల్లో సోమవారం రాత్రి నిర్వహించిన ఆత్మీయ సమావేశాల్లో బుర్రా పాల్గొన్నారు. ముందుగా మండల కేంద్రమైన గుడ్లూరులో రెడ్డిపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని భారీ ఎత్తున పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు, అభిమానుల సమక్షంలో బుర్రా ప్రారంభించారు. స్వర్ణాజీపురం గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు ఈర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీలోని టీడీపీకి చెందిన 60 కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో చేరగా వారందరికీ బుర్రా మధుసూదన్ యాదవ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే చెమిడిదిపాడు గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన ఎనిమిది కుటుంబాలు వారు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరగా వారికి కూడా బుర్రా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గుడ్లూరుకు వచ్చిన బుర్రా మధుసూదన్ యాదవ్‌కు కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

761 పొగాకు బేళ్లు కొనుగోలు



టంగుటూరులో వేలంలో పాల్గొన్న వ్యాపారులు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి సోమవారం దావగూడూరు, చింతలపాలెం గ్రామాల రైతులు 866 బేళ్లు తీసుకురాగా 761 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర కేజీ రూ.231, కనిష్ట ధర రూ.220, సరాసరి ధర రూ.228.73 పలికింది. వేలంలో 23 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

పొగాకు అత్యధిక ధర రూ.232

కొండపి(మర్రిపూడి): కొండపి పొగాకు వేలం కేంద్రానికి సోమవారం 897 బేళ్లు వేలానికి రాగా 667 కొనుగోలైనట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. అత్యధిక ధర రూ.232, అత్యల్ప ధర రూ.220, సరాసరి ధర 228 పలికిందని పేర్కొన్నారు.

పలువురు నాయకులకు మంత్రి సురేష్ పరామర్శ



కొణిజేడు నాయకుడు ఈదా వెంకటరెడ్డిని పరామర్శిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్



నవదీప్‌ని పరామర్శిస్తున్న మంత్రి సురేష్

టంగుటూరు: టంగుటూరులో మండలానికి చెందిన పలు గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులను సోమవారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పరామర్శించారు. కొణిజేడు గ్రామ ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఈదా వెంకటరెడ్డి ఇటీవల అస్వస్థతకు గురై చికిత్స అనంతరం ఒంగోలులోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా మంత్రి పరామర్శించారు. అలాగే అస్వస్థతకు గురై సంఘమిత్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కారుమంచి వాసి దోనెంపూడి ప్రవీణ్‌ను, ఎం.నిడమానూరు అరుంధతి కాలనీకి చెందిన కనుమూరి కొండమ్మ, ఆమె కుమారుడిని ఒంగోలు వెంకట రమణ ఆసుపత్రిలో మంత్రి పరామర్శించి ధైర్యం చెప్పారు. మంత్రి వెంట ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, పార్టీ మండల అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, జిల్లా గొర్రెల పెంపకందారుల అధ్యక్షుడు బొట్ల రామారావు, పమ్మి శేషిరెడ్డి, మేదరమిట్ల భరత్‌రెడ్డి, మల్లవరపు కోటిరెడ్డి, మల్లవరపు రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి మంత్రి పరామర్శ

జరుగుమల్లి: మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామానికి చెందిన సుదర్శి నవదీప్ వారం రోజుల క్రితం బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఒంగోలులోని వెంకటరమణ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆయనను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ పరామర్శించారు. వేగంగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. మంత్రి వెంట జరుగుమల్లి మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బత్తిన మనోహర్, పార్టీ నాయకులు ఉన్నారు.

టీడీపీ నుంచి 10 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి సురేష్



వావిలేటిపాడులో పార్టీలో చేరిన వారితో మంత్రి ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలోని వడ్డెపాలేనికి చెందిన 10 కుటుంబాలు సోమవారం మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు కుంచాల రవి, సాయివేణు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీ కార్యకర్తలు కుంచాల రవి, కుంచాల శ్రీనివాసులు, గుంజి రవికుమార్, గుంజి రమణ, తన్నీరు రమణయ్య, కుంచాల మంగమ్మ, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు కుంచాల లక్ష్మమ్మ, వల్లెపు ఆదిలక్ష్మి, కుంచాల చిన్నమ్మ, తన్నీరు సుబ్బలక్ష్మికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామని, రాబోయే రోజుల్లో టీడీపీని వీడేందుకు చాలా మంది సిద్ధంగా ఉన్నారని చెప్పారు

వైఎస్సార్ సీపీలో 48 మంది చేరిక

జరుగుమల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై వావిలేటిపాడు గ్రామానికి చెందిన 48 మంది టీడీపీ కార్యకర్తలు, నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి సోమవారం రాత్రి జరుగుమల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. జరుగుమల్లి మండల పార్టీ అధ్యక్షుడు బత్తిన మనోహర్, వావిలేటిపాడు సర్పంచ్ పాలేటి వెంకట రత్నం ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరిన వారు మాట్లాడుతూ.. కొండపిలో పార్టీ విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు దుంపా అనిల్‌కుమార్ రెడ్డి, జిల్లా ప్రచార విభాగం జాయింట్ సెక్రటరీ కొండూరి ప్రశాంత రెడ్డి, జరుగుమల్లి సర్పంచ్ కసుకుర్తి పున్నారావు, దగ్గుమాటి శంకరరెడ్డి, వైస్ ఎంపీపీ పులి భిక్షాలు, చాగంటి కొండయ్య, నాగినేని భాస్కర చౌదరి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జడా రిచర్డ్స్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే అన్నివర్గాల్లో ఆనందం

- జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం



తాళ్లూరులో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలోనే అన్నివర్గాల్లో ఆనందం పెరిగిందని జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని తాళ్లూరులో పార్టీ శ్రేణులతో సోమవారం సమావేశం నిర్వహించిన అనంతరం గడపగడపకు వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో గ్రామాల్లోని ప్రజలకు ప్రభుత్వ పాలనను చేరువ చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఎంపీపీ మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో మేలు జరిగిందని వివరించారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో సంక్షేమ పథకాల లబ్ధిదారులంతా ఫ్యాను గుర్తుకు ఓటేసి దద్దాల నారాయణయాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ మంగతాయారు, ఉప సర్పంచ్ మూలే మాలకొండారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే రహీం, బాలు కోటిరెడ్డి, సంగన గురుబ్రహ్మరెడ్డి, పాలూరి శ్రీను, బుజ్జి, నాగిరెడ్డి, సుబ్బారెడ్డి, పొల్లూరు చినసుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీలు వీరంరెడ్డి బ్రహ్మరెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, మార్తాల వెంకటేశ్వర్లు, సంగటి మహేంద్రారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సర్పంచ్‌లు మూలే గోవిందారెడ్డి, నాగేంద్రారెడ్డి, ముద్దా బాబు, రవి, వెంకటరెడ్డి, హనుమారెడ్డి, లక్కిరెడ్డి, నారాయణరెడ్డి, బాలు వెంకటేశ్వర్లు, బాలకొటిరెడ్డి, డి.వెంకటయ్య, స్థానిక నాయకులు, గృహ సారథులు పాల్గొన్నారు.

46 మద్యం సీసాలు స్వాధీనం

పామూరు: మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మండలంలోని బొట్లగూడూరు చెక్‌పోస్ట్ వద్ద అరెస్ట్ చేసి 46 క్వార్టర్ సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎం.సైదుబాబు తెలిపారు. బొట్లగూడూరు నుంచి మాలకొండ వైపు బైకులపై అక్రమంగా మద్యం తరలిస్తున్న నాగభూషణం నుంచి 16 మద్యం బాటిళ్లు, కొండయ్య నుంచి 30 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు. చెక్‌పోస్టును తహసీల్దార్ షేక్.షాకిర్‌పాషా తనిఖీ చేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ జె.సరస్వతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.